జయం

"మగాళ్లంటే నాకు చచ్చేంత భయం. చిన్నప్పట్నుంచీ గర్ల్స్ స్కూల్లో చదివినందుకేమో...వాళ్లంతా నాకు పులులూ సింహాల్లా కనిపిస్తూంటారు. ఈ భయం నా భవిష్యత్‌కి అడ్డంకి కాకమునుపే ఎలాగైనా దీన్ని పోగొట్టుకోవాలనుంది. అందుకు ఏం చేస్తే బావుంటుందంటావ్?" స్నేహితురాల్ని అడిగింది వాణి.

"సంవత్సరాల తరబడీ పాతుకుపోయిన భయాన్ని ఒక్కరోజులో వదలగొట్టడం సాధ్యం కాదు. ఇందుకోసం నువ్వు చాలా చేయాల్సుంటుంది. చేస్తావా?" ప్రశ్నించింది రాణి.

"చెప్పు ఏం చేయాలో?"

"ముందు నువ్వు కో ఎడ్యుకేషన్ కాలేజీలో చేరాలి."

"ఆ తర్వాత?"

"నీకో అన్నయ్యున్నాడు కదా! అతన్తో నువ్వు చాలా నిర్భయంగా మాట్లాడతావు కదా! అంచేత కనిపించే ప్రతి అబ్బాయిలోనూ నువ్వు నీ అన్నని చూసుకోవాలి. ఇలా చేస్తే కొంత భయం తగ్గుతుంది. పలకరించిన ప్రతి కుర్రాడికీ "హాయ్ అన్నా" అంటూ వరస కలిపావే అనుకో! అప్పుడు మరికొంత భయం పోతుంది. అలా...అలా కొన్నాళ్లకి అసలు నీకు మగాళ్లంటే జంకు లేకుండా పోతుంది. ఎలా ఉంది ఐడియా?" అడిగింది రాణి.

"అద్భుతంగా ఉంది. అసలిది వింటుంటేనే సగం భయం పోయింది. ఈ క్షణం నుంచీ దీన్ని అమల్లో పెట్టేస్తాను" మెరుస్తున్న కళ్లతో చెప్పింది వాణి. చెప్పడమే కాదు, వెంటనే దాన్ని ఆచరణలో పెట్టేసింది కూడా.

అలా...కాలగర్భంలో కొన్ని రోజులు కలిసిపోయాయి. వాణికి మగాళ్ల పట్ల ఉన్న భయాలైతే తగ్గలేదు కానీ ఆమె ప్రయత్నాలలా కొనసాగుతూనే ఉన్నాయ్. ఇంతలో ఓరోజు...

"వాణీ! ఇలా రా!" అన్న అన్నగారి పిలుపుతో చదువుతున్న పుస్తకాన్ని పక్కన పడేసి హాల్లోకి వచ్చింది వాణి. అక్కడ అన్నగారితో పాటు దాదాపు అతని వయసే ఉన్న మరో వ్యక్తి కూడా ఉండడం చూసి గతుక్కుమంది. అంతలోనే రాణి చెప్పిన సలహా గుర్తు రావడంతో తనని తాను సంభాళించుకుని ధైర్యంగా నిలబడింది.

అక్కడికొచ్చిన చెల్లెలికి తన ఫ్రెండ్ సుధాకర్‌ని పరిచయం చేశాడు వాణి అన్నయ్య. ఆమెను చూస్తూనే "హలో!" అన్నాడు సుధాకర్.

అతనలా పలకరించగానే ఆమెకి ముచ్చెమటలు పట్టాయి. అయినా తనని తాను అదుపు చేసుకుంది. సూటిగా సుధాకర్ వైపు చూసింది. ఈసారి ఆమె కళ్లకి అతను అచ్చం తన అన్నలాగే కనిపించాడు. "హాయ్ అన్నా! బాగున్నావా?" అంది చప్పున.

అంతే! ఆ పలకరింపుతో అటు సుధాకర్, ఇటు వాణి అన్నయ్య ఇద్దరూ కరెంటు షాక్ తిన్న కాకుల్లా అయిపోయారు. ఆ షాక్‌లోంచి ముందుగా తేరుకున్నది సుధాకరే. జరిగిందేదో అర్థమయ్యాకా ఇక తను అక్కడుండడం అనవసరమనిపించిందతనికి. క్షణం ఆలస్యం చేయకుండా లేచి బయటకి వెళ్లిపోయాడు.

"అసలు...నీకేమైనా బుద్ధుందా?" సుధాకర్ వెళ్లిపోయాకా వాణి మీద గయ్యిమన్నాడు ఆమె అన్న.

"ఇప్పుడేమైందనీ?" అయోమయంగా అడిగింది.

"సర్వనాశనమైంది." "అంత తప్పు నేనేం చేశానూ?"

"ఆ వచ్చినవాణ్ణి 'అన్నా' అని పిలిచావ్ చూడూ! అదే నువ్వు చేసిన పొరపాటు. అసలు వాడెవడో తెలుసా? ఓ పెద్ద కంపెనీలో ఇంజినీర్. రేపో మాపో రెక్కలు కట్టుకుని అమెరికాకి ఎగిరిపోవాలనుకుంటున్నవాడు. అలాటివాణ్ణి కష్టపడి ఒప్పించి ఈ ఇంటికి ఎందుకు తీసుకొచ్చానో తెలుసా? అతనికి నువ్వూ, నీకు అతనూ నచ్చితే మీ ఇద్దరికీ పెళ్లి జరిపిద్దామని. కానీ నువ్వేమో వాడికి అన్న వరస కలిపి అంతా తలక్రిందులు చేశావు" చెల్లెలి మీద మండిపడిపోయాడతను.

అసలు విషయం అర్థమయ్యేసరికి తెల్లబోయింది వాణి. కేవలం అనాలోచితంగా తను అన్న ఒక్కమాట వల్ల అంత మంచి సంబంధం తప్పిపోవడం ఆమెకి నిజంగానే బాధ కలిగించింది. అదుగో...అప్పుడనుకుంది...మనకి గల ఒక భయాన్ని జయించామా లేదా? అన్నది కాదు ముఖ్యం. "ఏవిధంగా జయించామన్నదే ప్రధానం. అలా కాకుండా 'ఏదో రకంగా' భయాన్ని పోగొట్టుకోవాలనుకుంటే అందువల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువ. నిజమే. మనసుని గట్టిపర్చుకోగలిగితే దేనికీ భయపడక్కర్లేదు...అని!

-అగస్త్యప్రగడ హేమంత (హైదరాబాద్)

PACE ఆధ్వర్యంలో 75% ఫీజు తగ్గింపుతో రాష్ట్ర వ్యాప్తంగా 300 కేంద్రాల ద్వారా

PACE GROUP

నిరుద్యోగ యువతీ యువకులకు, విద్యార్థులకు

కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ

ESTC గుర్తింపుగల వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ

PACE GROUP in association with ESTC, a UNDP Project under GOVT. OF INDIA

ఉపాధి అవకాశాలుగల వివిధ వృత్తి విద్యా కోర్సులలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నేటి సమాజంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకొన్న వివిధ రంగాలలో ఉద్యోగ/ స్వయంఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకొని పట్టణ, జిల్లా/గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు, విద్యార్థిని విద్యార్థులకు వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకుగాను పేస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రారంభించిన ఈ కార్యక్రమము ద్వారా ట్యూషన్‌ఫీజులో 75% తగ్గింపుతో **రాష్ట్రవ్యాప్తంగా 300 కేంద్రాల** ద్వారా ఈ క్రింద తెల్పిన కోర్సులకు గాను శిక్షణ ఇవ్వబడును. రాష్ట్ర వ్యాప్తంగా అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వివిధ రంగాలలో వృత్తి విద్యా కోర్సులు

- ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులు : DFT, PGDFT
- మల్టీమీడియా కోర్సులు : DMA, PGDMA
- టీచర్ ట్రైనింగ్ కోర్సులు : PPTTC, ACTTC
- మొబైల్ లిపేరింగ్ కోర్సులు : DMSM, PGDAMT
- హోటల్ మేనేజిమెంట్ కోర్సులు : DHM, PGDHMCT
- హాస్పిటల్ మేనేజిమెంట్ : DHCO, DMS, PGDHA
- కంప్యూటర్ : DCA, PGDCA, DCH, DCAC, DDTP
- బ్యూటీ కల్చర్ : Beautician Training
- అకౌంట్స్ & టాక్సేషన్: DIT, PGDIT
- టెక్నికల్ : DTV, DSP
- బయో ఇన్ఫర్‌మేటిక్స్: DBI, PGDBI
- క్యాడ్ & కామ్: PG Dip. in CAD/CAM

కనీస అర్హత: 10వ తరగతి / ఇంటర్ / డిగ్రీ

గుర్తింపు: కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈ.ఎస్.టి.సి. ఆమోదిత డిప్లొమో సర్టిఫికెట్స్ ఇవ్వబడును. పలు డిప్లొమో సర్టిఫికెట్స్ ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్‌లో రిజిష్టర్ చేసుకోబడును. శిక్షణా కాలంలో ఉచితంగా కోర్సు మెటీరియల్ ఇవ్వబడును.

శిక్షణకు ఎంపిక : రిజర్వేషన్, వార్షిక ఆదాయం, మార్కుల ఆదారంగా అభ్యర్థులను ఎంపిక చేయబడును.

శిక్షణ: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన 300ల శిక్షణా కేంద్రాల ద్వారా

స్టయిఫండ్ : రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడిన 300 మంది అభ్యర్థులకు రూ. 600/-

అప్రెంటిస్‌షిప్ : రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణలో ప్రతిభ కనబరచిన పలువురికి శిక్షణానంతరం రూ. 1200/-.

కనీస అర్హత : 10వ తరగతి / ఇంటర్ / డిగ్రీ **గుర్తింపు:** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇ.ఎస్.టి.సి. ఆమోదిత డిప్లొమో సర్టిఫికెట్స్ ఇవ్వబడును. పలు డిప్లొమో సర్టిఫికెట్స్ ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్‌లో రిజిష్టర్ చేసుకోబడును. శిక్షణా కాలంలో కోర్సు మెటీరియల్ ఇవ్వబడును.

దరఖాస్తు చేయు విధానం : క్రింద ఇవ్వబడిన దరఖాస్తు ఫారం పూర్తిచేసి దానితోపాటు అర్హత, కులము, ఆదాయ ధృవీకర పత్రములు జతపరుస్తూ పదిరూపాయల పోస్టల్ స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవర్‌ను క్రింది అడ్రస్‌కు పోస్ట్ లేదా కొరియర్ ద్వారా పంపవలెను. ఎంపిక చేయబడిన అభ్యర్థులకు పోస్ట్ ద్వారా సెలక్షన్ లెటర్, ప్రాస్పెక్టస్, శిక్షణా కేంద్రం అడ్రస్ పంపించబడును. దరఖాస్తు ఫారం పంపుటకొనుటకు చివరి తేది **5-01-2005.**

ప్రోగ్రామ్ డైరెక్టర్, పేస్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్
C/o. పేస్ గ్రూప్, సి-201, మయూర్ కుషల్ కాంప్లెక్స్, చెర్మాస్ ప్రక్కన, ఆబిడ్స్, హైదరాబాద్ - 500 001.
Cell : 98487 22036, 98494 07643, Ph: 040-2329 7077, 2329 7088, 2329 8720

శిక్షణ ఇచ్చుటకై కంప్యూటర్ సెంటర్లు, కాలేజీలు, స్కూల్స్, వివిధ శిక్షణా సంస్థలు పై నంబర్లలో సంప్రదించవలెను

దరఖాస్తు ఫారము

కోర్సు పేరు :.....

అభ్యర్థి పేరు : .....

తండ్రి పేరు : .....

వార్షిక ఆదాయం : .....

పుట్టిన తేది :.....

చిరునామా :.....

.....

.....

పిన్‌కోడ్:.....

ఫోన్ : .....

విద్యార్హత, మార్కులు: .....

కులము : .....

అభ్యర్థి సంతకము.